గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ మెటీరియల్ సిద్ధం

● కలెక్టర్ వెంకట్రావ్

ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్, అదనపు కలెక్టర్ ప్రియాంక

సూర్యాపేట, మే 25 : నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నిక కోసం ఉపయోగించే పోలింగ్ మెటీరియల్‌ను సిద్ధం చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్యాకింగ్ చేసి భద్రపర్చిన పోలింగ్ మెటీరియల్‌ను శనివారం అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26న కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఎన్నికల సామగ్రితో సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 16 రూట్లోలో ఏర్పాటు చేసిన 71 పోలింగ్ కేంద్రాలకు భారీ బందోబస్తు నడుమ మెటీరియల్‌ను తరలిస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ అప్పారావు, డీఎస్ఓ మోహన్‌బాబు, ఆర్‌డీఓ వేణుమాధవ్, తాసీల్దార్ శ్యామ్ సుందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రాజు, ఏఓ సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రత్యేక క్యాజువల్ సెలవు : పోలింగ్ రోజున ఓటు వేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు ప్రత్యేక క్యాజువల్ సెలవు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకట్రావ్ తెలిపారు. ప్రైవేట్ సంస్థలకు సెలవు ఇచ్చే అవకాశం లేకపోవడంతో డ్యూటీ షిఫ్ట్‌లలో మార్పులు చేయాలని యాజమాన్యాలను ఆదేశించారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

● ఐసీడీఎస్ పీడీ వెంకటరమణ

నేరేడుచర్లలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ వెంకటరమణ

నేరేడుచర్ల, మే 25 : ఈ నెల 27న జరుగనున్న నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు నేరేడుచర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం స్థానిక పోలింగ్ కేంద్రాలను ఐసీడీఎస్ పీడీ వెంకటరమణ, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా 2,290 పట్టభద్రుల ఓట్లకు గాను మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. 12 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తాసీల్దార్ సురభి సైదులు తెలిపారు. ఎన్నికలకు 15 మంది పోలీస్ సిబ్బందిని నియమించినట్లు ఎస్ఐ రవీందర్‌నాయక్ వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తాసీల్దార్ వినోద్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ కేంద్రం నంబర్ 435లో 1,009 మంది, 436లో 1,023 మంది మొత్తం 2,032 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

ఈసీ అనుమతితో బదిలీలు పదోన్నతులు చేపట్టాలి

● తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హనుమంతరావు

బొడ్రాయిబజార్, మే 25 : ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ అనుమతి రాగానే వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హనుమంతరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సరస్వతి ఉన్నత పాఠశాలలో టీపీయూఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఆరేండ్లుగా బదిలీలు నిర్వహించకపోవడం, ఏనిమిదేండ్లుగా పదోన్నతులు లేక అనేక పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరతతో పాఠశాల విద్యా వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల్లో విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు ఆర్థిక సెలవులు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెలకలపల్లి పెంటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ రామ్మూర్తి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యామా రమేశ్, జిల్లా కోశాధికారి బ్రహ్మచారి, యానాల వెంకట్‌రెడ్డి, తిరుమలేశ్, సాయికుమార్, పూల్‌సింగ్, సతీశ్, శ్రీదేవి, రేణుక, కళావతి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, ప్రభాకర్, దశరథ, కృష్ణారెడ్డి, సంతోష్‌కుమార్, నవీన్‌రెడ్డి, ధనేశ్వర్‌రావు, సురేశ్, కార్తీక్‌రెడ్డి, వినయ్, లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

● ఏఓ మురళీకృష్ణ

నూతనకల్, మే 25 : రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, ఎస్ఐ జూలూరి సైదులు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఎరువులు, విత్తనాల దుకాణంలో ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు, ఎరువులు కోనుగోలు చేయాలని, తప్పకుండా బిల్లులు పొందాలని సూచించారు. డీలర్లు తమ లైసెన్స్, స్టాక్ బోర్డు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వారి వెంట సిబ్బంది, ఏఈఓ జానయ్య ఉన్నారు

అందుబాటులో జీలుగ, జనుము విత్తనాలు

పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు ఏఓ మురళీకృష్ణ తెలిపారు. జనుము 40 కిలోల బస్తా ధర రూ.1,460, జీలుగ విత్తనాలు 30 కిలోల బస్తా ధర రూ.1,130 ఉన్నట్లు చెప్పారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలను తీసుకుచ్చి ఆయా గ్రామాల ఏఈఓల దగ్గర పర్మిట్ తీసుకుని కొనుగోలు చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది

సాదు వేణు S/o.పాండురంగం, H.No.3-8-81/1, ముదిరాజ్ వాడ, భువనగిరి నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.3571/2001, Sy numbers (765,770,771,772,774 & 775)Plot number 181(120 yards) గత వారంలో దమ్మాయిగూడ నుండి భువనగిరికి ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సంప్ర||9553847745.

WANTED

★బ్యాట్రి, ఆటో ఎలక్ట్రికల్ వర్క్ పని వచ్చినవారు కావలెను. పురుషులు మాత్రమే. సంప్ర: 9849727105.

NT-333859

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంబంధించిన మాధ్యం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా: దర్షపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కొండమల్లేపల్లి : 9182777030 | భువనగిరి : 9182777038
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తొర్రూర్ : 9182777638

నిరుద్యోగుల గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

● బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

మోతె : మండలంలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్

నూతనకల్, మే 24 : నిరుద్యోగుల గొంతుక రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటు వేస్తే ప్రశ్నించడం పక్కన పెట్టి ప్రభుత్వాన్ని ప్రశంసించడమే పనిగా పెట్టుకుంటారన్నారు. బిట్స్ పిలానీలో ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తి ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చాడని, ఆయనకు కేసీఆర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారన్నారు. రాకేశ్‌రెడ్డిని గెలిపించుకుంటే నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై ప్రశ్నిస్తారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేశ్, మండల కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నాయకులు గాజుల తిరుమలరావు, మహేశ్వరం మల్లికార్జున్, చూడి లింగారెడ్డి, గుగులోతు నర్సింగ్‌నాయక్, బిక్కి బుచ్చయ్య, గాడ్పుల లింగరాజు, తాడూరి సైదులు, సురేందర్‌నాయక్, మన్నెం రమేశ్, మొగుళ్ల వెంకన్న, పులుసు వెంకన్న, యాదగిరి, విజయ్‌కుమార్, విద్యాసాగర్, కరుణాకర్, సంతోశ్ పాల్గొన్నారు.

మోతె : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మండలంలోని రాఘవాపురం ఎక్స్‌రోడ్‌లో కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, రాఘవాపురం ఎంపీటీసీ మద్దిసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్, కారింగుల శ్రీనివాస్‌గౌడ్, నాగరాజు, విక్రమ్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిరాల, మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మండలాధక్షుడు ఎస్ఏ రజాక్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, మాజీ ఉప సర్పంచ్ మల్లాల నర్సయ్య, శేరి మోహన్‌రెడ్డి, రాంపాక నాగరాజు, బత్తిని గిరి పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డికి అండగా నిలుద్దాం

మఠంపల్లి : ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే గొంతుక, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి అండగా నిలుద్దామని జడ్పీటీసీ జగన్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని 492వ బూత్‌లో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బానోతు కోటానాయక్, ధరావత్ లక్ష్మణ్‌నాయక్, రవీందర్‌నాయక్, బానోతు కాంతారావు, కోట్యానాయక్, లక్కీనాయక్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జయబాబు, గ్రంథాలయ మాజీ చైర్మన్ మార్కండేయ, నాయకులు శ్రీను, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, సుందరయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి రాం సైదులు, పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షుడు చామకూరి అంజిగౌడ్ అన్నారు. పొనుగోడు గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నిరుద్యోగ భృతి ఇప్పించాలంటే మండలిలో రాకేశ్‌రెడ్డి గొంతుక వినిపించే అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.

హుజూర్‌నగర్ : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ కార్మిక సంఘ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్‌కు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్ ఈఎస్ఐ దవాఖానలో ఓట్లు అభ్యర్థించారు.

కోదాడ రూరల్ : ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ ముత్తవరపు రమేశ్, జి. శ్రీకాంత్, గంటా శ్రీనివాస్‌రావు, దాసరి వీరబాబు, కోటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

పాలకవీడు : రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవినాయక్, సైదులు, వెంకట్‌రెడ్డి, అశోక్‌నాయక్, లక్ష్మారెడ్డి, పెరుమాళ్ల సతీశ్, వెంకటేశ్వర్లు, మంద నాగయ్య పాల్గొన్నారు.

రాకేశ్‌రెడ్డికే మాల సామాజికవర్గ పట్టభద్రుల మద్దతు : అశోద రవి

బొడ్రాయిబజార్ : సమావేశంలో మాట్లాడుతున్న మాల మహానాడు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు అశోద రవి

బొడ్రాయిబజార్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మాల సామాజిక వర్గానికి చెందిన పట్టభద్రుల మద్దతు ప్రశ్నించే గొంతుక, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికే అని మాల మహానాడు ఐక్య వేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు అశోద రవి తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ.. రాకేశ్‌రెడ్డితోనే నిరుద్యోగులు, పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వం చేత సమస్యలు పరిష్కరించుకోవాలంటే ప్రశ్నిం చే గొంతుకకే పట్టభద్రులంతా మద్దతు తెలుపాలని కోరారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల మురళి, జిల్లా నాయకులు తుమ్మ కొమ్మ విజయ్, కంచి ప్రవీణ్, నాగమల్ల సుందర్, కొడిరెక్క సుధాకర్, నాగమల్ల సోమేందర్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంలో పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

నూతనకల్ : మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య

మఠంపల్లి : మఠంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ జగన్‌నాయక్

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : పొనుగోడులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఉపేందర్

కోదాడ రూరల్ : దోరకుంటలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి

పాలకవీడు : యల్లాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రవరం ఆలయ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

● రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు పండుస్వామి కుటుంబం ఫిర్యాదు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ సభ్యుడు శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న పండు స్వామి తండ్రి నాగయ్య, ఆంజనేయులు

కోదాడ రూరల్, మే 25 : మండలంలోని ఎర్రవరం దూళ్లగుట్టపై వెలసిన బాల ఉగ్రనరసింహస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామానికి చెందిన సూరేపల్లి హుసేన్ అలియాస్ పండుస్వామి, ఆయన కుటుంబాన్ని కులం పేరుతో దూషించిన ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం పండుస్వామి తండ్రి నాగయ్య, దళిత నాయకులు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొండపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ.. గట్టుపై స్వామి వెలసి ఉన్నాడని ప్రపంచానికి తెలిపిన దళిత బిడ్డ పండుస్వామి ఆలయం అభివృద్ధి చెందిన తర్వాత అంటరాని వాడిగా అవమానపరచడం అగ్రవర్ణ అహంకారంగా అభివర్ణించారు. అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బెజవాడ శ్రావణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

తిరుమలగిరి, మే 25 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మండలంలో శనివారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మహబూబ్ కుమారుడు అమీర్ (17) తొర్రూరు నుంచి తిరుమలగిరి వైపు ఆటోలో వస్తుండగా మండల పరిధిలోని తొండ శివారులో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.

వడదెబ్బతో వృద్ధుడు మృతి

ఆత్మకూర్.ఎస్, మే 25 : వడదెబ్బతో వృద్ధుడు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కోటపహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న (75) బుధవారం ఉపాధి హామీ పనికి వెళ్లి వడబెబ్బకు గురయ్యాడు. వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురై శనివారం మృతి చెందినట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో బర్రె..

ఆత్మకూర్.ఎస్, మే 25 : విద్యుదాఘాతంతో బర్రె మృతిచెందిన ఘటన మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన జటంగి సత్తయ్య పాడి బర్రె రోజులానే మేతకు వెళ్లగా విద్యుత్ వైర్లకు తగిలి కరెంట్ షాక్‌కు గురై చనిపోయింది. సుమారు రూ.70 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు.

గుండ్లకుంట చెరువులో చేపలు మృత్యువాత

● కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రూ.10 లక్షలు నష్టం

కుడకుడ గుండ్లకుంటచెరువులో మృత్యువాతపడ్డ చేపలు

చివ్వెంల, మే 25 : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ గుండ్లకుంట చెరువులో శనివారం భారీ ఎత్తున చేపలు మృతి చెందాయి. కుడకుడ మత్స్య సహకార సంఘం నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ శివారులో గల గుండ్లకుంట చెరువును రెండేండ్ల క్రితం ఎండీ జహీర్, షేక్ ఖలీల్ లీజుకు తీసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి వరకు చేపలు పట్టుకున్న కాంట్రాక్టర్లు లీజు సమయం ముగుస్తుండడంతో చేపలు పైకి లేవడం కోసం మోతాదుకు మించి బ్లీచింగ్ చల్లడంతో చేపలు మృత్యువాత పడ్డట్లు చెప్పారు. పెద్ద చేపలతో పాటు పిల్లలు సైతం మృత్యువాత పడ్డట్లు వివరించారు. పిల్లలు పెరిగితే మత్స్యకారులకు ఆదాయం వస్తుందని, ఇప్పుడు అవికూడా చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని మత్స్యకారులు వెల్లడించారు. చేపల మృతికి కారకులైన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో కుడకుడ మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పొన్నెబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు పున్నయ్య, కార్యదర్శి ఈదయ్య, శ్రీను, నాగరాజు, ఉప్పలయ్య, సత్యనారాయణ, మహేశ్, సతీశ్, భారతమ్మ, నాగలక్ష్మి, సైదులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి

● ఎంపీడీఓ గిరిబాబు

కంప చెట్లను తొలగించే పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ గిరిబాబు

చిలుకూరు, మే 25 : మండల వ్యాప్తంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎంపీడీఓ గిరిబాబు తెలిపారు. శనివారం చిలుకూరు నుంచి బేతవోలు గ్రామానికి వెళ్లే డొంక దారిలో కంప చెట్లను, చెత్తాచెదారాన్ని తొలగించారు. పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరీపుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా అశోక్‌ను గెలిపించాలి

● బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు నర్సింహారావు

గరిడేపల్లిలో మాట్లాడుతున్న నర్సింహారావు

గరిడేపల్లి, మే 25 : వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీగా స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండమీది నర్సింహారావు కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులకు సరైన న్యాయం జరుగాలంటే ఎమ్మెల్సీగా పాలకూరి అశోక్‌కు పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు అమరవరపు వెంకటేశ్వర్లు, కోశాధికారి మేరుగ మట్టపల్లి, హుజూర్‌నగర్ మండలాధ్యక్షుడు సతీశ్ పాల్గొన్నారు.

విప్లవ పంథాను అందించిన నక్సల్బరీ పోరాటం

● ఇఫ్టూ జిల్లా కార్యదర్శి నాగయ్య

బొడ్రాయిబజార్ : విప్లవ జెండాను ఆవిష్కరిస్తున్న ఇఫ్టూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య

బొడ్రాయిబజార్, మే 25 : భారతదేశ పీడిత ప్రజలకు విప్లవ పోరాట మార్గాన్ని చూపిన నక్సల్బరీ పోరాటానికి 57ఏండ్లు నిండాయని ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. శనివారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నక్సల్బరీ 57వ వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. భూమి, భూక్తి, విముక్తి కోసం సాగిన నక్సల్బరీ పోరాటం అందించిన స్ఫూర్తితో దేశంలో హింస, అణిచివేత, పీడనలకు వ్యతిరేకంగా విప్లవ పోరాటాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. నక్సల్బరీ పోరాట స్ఫూర్తితో బలమైన విప్లవోద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల సైదులు, అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యులు తడక మల్ల సంజీవరెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పార్టీ సబ్ డివిజన్ నాయకులు బండి రవి, పెద్దింటి అశోక్‌రెడ్డి, పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పార్టీ పట్టణ నాయకులు దండి ప్రవీణ్, శ్రీధర్ పాల్గొన్నారు.

వెలిదండలో..

గరిడేపల్లి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వెలిదండ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నక్సల్బరీ 57వ వార్షికోత్సవాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు.